VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
Australia, Canada, U.K, U.S.A, New Zealand
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27626184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com
AAERI QEAC No. E334


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 108, పేజీలు - 08

శనివారం, ఆగష్టు 17, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

# టీపీసీసీ చీఫ్ ఖరారులో కొత్త ట్విస్ట్



## ఆయన వైపే మొగ్గు.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. పార్టీ అధినాయకత్వంతో సమావేశం కానున్నారు. కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తున్న టీపీసీసీ చీఫ్ నియామకంతో పాటుగా నామినేటెడ్ పదవులు మంత్రివర్గ విస్తరణ పైన చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే టీపీసీసీ నియామకం పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, స్థానికంగా నెలకొన్న పరిస్థితులతో రేవంత్ ఛాయిస్ కీలకం కానుంది. అదే సమయం లో కీలక పదవుల భర్తీ పైన తుది నిర్ణయంతీసుకోనున్నారు.

### ఢిల్లీకి రేవంత్

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఖరారులో కీలక పరిణామలు చోటు చేసుకుంటున్నాయి. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ టీపీసీసీ నియామకం పూర్తి చేయాలని కాంగ్రెస హైకమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా పలువురి ముఖ్యుల పేర్లు ఇప్పటికే తెర మీదకు వచ్చాయి. మహేశ్‌కుమార్ గౌడ్ తనకు దాదాపు పదవి ఖాయమైందన్న ధీమాతో ఉండగా తాజాగా తెరమీదకు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేరు వచ్చింది. ఆయన తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇస్తారని, పీసీసీ అధ్యక్ష పదవి తనదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### టీపీసీసీ రేసులో

పీసీసీ పదవి గిరిజన వర్గానికి ఇవ్వాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేరు కూడా తెరపైకి వచ్చింది. పార్టీలో మాదిగ సామాజికవర్గానికి చెందిన లక్ష్మణ్‌కు పీసీసీ అధ్యక్ష పదవి ఇస్తే మంచిదని, ఎస్సీల వర్గీకరణ రాష్ట్రంలో ప్రధానాంశంగా ఉండటంతో లక్ష్మణ్ వంటి సీనియర్లకు పీసీసీ పదవి ఇస్తే బాగుంటుందన్న ప్రతిపాదన వచ్చినట్టు తెలుస్తున్నది. మరో నేత మధుయాష్కి కూడా రేసులో ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ఈ మొత్తం సమీకరణాల పై రేవంత్ చర్చించిన తరువాత తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

### కీలక చర్చలు

ఇక, నామినేటెడ్ పదవుల్లోనూ భారీగా ఆశావాహులు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా రేవంత్ తన పర్యటనలో నామినేటెడ్ పోస్టులకు కూడా 20 మందిని ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. పార్టీ విభాగాలకు అధ్యక్షుల నియామకం, మంత్రి పదవుల విస్తరణ వంటి అంశాలపైనా చర్చించనున్నట్టు సమాచారం. దీంతో పాటు ఢిల్లీలో ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతోనూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చర్చించనున్నారు. రేవంత్ ఢిల్లీ పర్యటనతో పదవుల పైన ఒక స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల

# షెడ్యూల్ విడుదల


- ఆర్టికల్ 370 రద్దు తరవాత తొలిసారి ఎలక్షన్స్
- హరియాణా అసెంబ్లీకి ఒకే విడతలో జరగనున్న పోలింగ్
- రెండు రాష్ట్రాల్లో అక్టోబరు 1న వెల్లడికానున్న ఫలితాలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రధాని ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి జమ్మూ కశ్మీర్, హరియాణా అసెంబ్లీల ఎన్నికల తేదీలను ప్రకటించారు. జమ్మూ కశ్మీర్‌లో 87 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా మూడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ సెప్టెంబరు 18న రెండో విడత సెప్టెంబరు 25న, మూడో విడత అక్టోబరు 1న నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి ఎన్నికలు జరగనున్నాయి. చివరిసారిగా 2014లో 6లో



# సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

## - అది నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రైతు రుణమాఫీ గురించి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు అందరూ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఆ విమర్శలకు గట్టి కౌంటర్ ఇస్తున్నారు. ఇక రాజీనామాలు, రాజకీయ సన్యాసాలు అంటూ నేతల మధ్య రుణమాఫీ అంశం భగ్గుమని మండుతోంది. ఈ క్రమంలోనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీని ఆగస్టు 15 వ తేదీతో పూర్తి చేశామని ప్రభుత్వం చెబుతుండగా రేవంత్ సర్కార్ అన్నీ దొంగ లెక్కలే చెబుతోందని ప్రతిపక్షం మండిపడుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో రైతు రుణమాఫీ గురించి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు అందరూ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఆ విమర్శలకు గట్టి కౌంటర్ ఇస్తున్నారు. ఇక రాజీనామాలు, రాజకీయ సన్యాసాలు అంటూ నేతల మధ్య రుణమాఫీ అంశం భగ్గుమని మండుతోంది. ఈ క్రమంలోనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీని ఆగస్టు 15 వ తేదీతో పూర్తి చేశామని ప్రభుత్వం 6లో

ఎమ్మెల్సీగా

# బొత్స ఏకగ్రీవం

- ప్రకటించిన ఎన్నికల అధికారులు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ఎన్నికయ్యారు. బొత్సకు పోటీగా ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవటంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించినట్లుగా అధికారికంగా ప్రకటించారు. అధికారంలో 6లో

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- సీఎం చంద్రబాబుతో టాటా గ్రూపుల చైర్మన్ భేటీ
- చంద్రబాబుతో చంద్రశేఖరన్ భేటీఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- సీఎం చంద్రబాబుతో టాటా గ్రూపుల చైర్మన్ భేటీ
- చంద్రబాబుతో చంద్రశేఖరన్ భేటీ
- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కో చైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 కోసం ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనుంది. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా ఈ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్‌కు టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ కో ఛైర్మన్‌గా ఉంటారు. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ప్రకటించారు. శుక్రవారం టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాధ్రప్రదేశ్-విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చించారు. ఏపీలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్‌లైన్స్ విస్తరణ అంశాలపైనా ఆయనతో చర్చించారు. ఏపీలో సోలార్, టెలీకమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటుపైనా చర్చించారు. అనంతరం సీఐఐ ప్రతినిధుల బృందం కూడా చంద్రబాబుతో భేటీ అయ్యింది. ఏపీ ప్రభుత్వం త్వరలోనే నూతన పారిశ్రామిక విధానం తీసుకు రానుంది. ఈ విధానం గురించి చంద్రబాబు సీఐఐ ప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఏపీలో పెట్టుబడుల ఆకర్షణకు తీసుకోవాల్సిన చర్యలపైనా వారితో చర్చించారు. ఇక అమరావతిలో సిఐఐ భాగస్వామ్యంతో స్టేట్ 6లో

# కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం

- టీపీసీసీ చీఫ్‌గా కేటీఆర్
- కేసీఆర్‌కు ఏఐసీసీ
- కవితకు రాజ్యసభ ఎంపీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్, బీజేపీల మధ్య విమర్శల్లో ఆ రెండు పార్టీలకు బీఆర్ఎస్ ప్రధాన అస్త్రంగా కనిపిస్తోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శలు చేస్తుండగా కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ బీజేపీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచే 6లో



# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

## - గవర్నర్‌గా కేసీఆర్ - కవితకు బెయిల్ - ఢిల్లీలో రేవంత్ హాట్ కామెంట్స్

**న్యూఢిల్లీ/ హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు జరుగుతాయని అన్నారు రేవంత్ రెడ్డి. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుకూ కీలక వ్యాఖ్యలు చేశారు. కచ్చితంగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని నొక్కి మరీ చెప్పారు. అనంతరం జరిగే పరిణామాలను వివరించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తర్వాత కేసీఆర్‌ను గవర్నర్‌గా పంపిస్తారని రేవంత్ చెప్పుకొచ్చారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలులో ఉన్న కవిత అప్పుడు బెయిల్ వస్తుందని తెలిపారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి వస్తుందని, తెలంగాణలో హరీశ్‌రావు ప్రతిపక్ష నేతగా ఉంటారని అన్నారు. ఉన్న నలుగురు రాజ్యసభల ఎంపీలు కూడా బీజేపీలో చేరిపోతారని అన్నారు. అనంతరం కవితకు బెయిల్ వస్తుందని ఆమెను కూడా రాజ్యసభకు పంపిస్తారని చెప్పుకొచ్చారు.

### తప్పుడు ప్రచారం చేయొద్దని కేటీఆర్ సూచన



బీఆర్ఎస్, బీజేపీ విలీనం వార్తలు ఎప్పటి నుంచో వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో దీనిపై తెగ చర్చించుకుంటున్నారు. అందుకే పది రోజుల క్రితం ఇలాంటి వాటిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. మొదటి నుంచి తెలంగాణ కోసం, ప్రజల కోసం కొట్లాడిన 6లో

షార్ నుంచి విజయవంతంగా

# ఎస్ఎస్ఎల్‌వీ డీ3 ప్రయోగం

## - 17 నిమిషాల్లో కక్ష్యలోకి చేరిన ఉపగ్రహాలు

**శ్రీహరికోట (ప్రశ్న న్యూస్)** షార్ నుంచి ఎస్ఎస్ఎల్‌వీ డీ3 విజయవంతంగా ప్రయోగించారు. శుక్రవారం ఉదయం 9.17 నిమిషాలకు ఈ స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ నింగిలోకి పంపించారు. దీనికి నిన్న అర్ధరాత్రి 2 గంటల నుంచి కౌంట్ డౌన్ ప్రక్రియ కొనసాగుతోంది. 9.17 నిమిషాలకు ప్రారంభమైన ప్రయోగం దాదాపు 17 నిమిషాల్లో పూర్తి అయింది. ఈ వెహికల్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్%-%08)తో పాటు 6లో



# ఎమ్మెల్సీలుగా ప్రొ కోదండరాం, ఆమీర్ అలీఖాన్ ప్రమాణం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వీరి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, ప్రభుత్వం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రొఫెసర్ కోదండరామ్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మీడియాతో కాసేపు ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. తాను ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారని ఆయన



తెలిపారు. ఉద్యమకారుల ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తాను పనిచేస్తానని కోదండరామ్ తెలిపారు. తెలంగాణ రావడం వలనే తనలాంటి ఉద్యమకారులకు గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. దీన్ని పదవిలా కాకుండా 6లో

# ఎల్ఆర్ఎస్‌పై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

## - వారికే అవకాశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎల్ఆర్ఎస్‌పై గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు సంబంధించి తాజాగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నియమ నిబంధనలు జారీ చేసింది. 2020 లో జారీ చేసిన జీవో 131, జీవో 135 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తాజాగా నియమ నిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. అయితే 2020 ఆగస్టు 26 వ తేదీ కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లే అవుట్లకు మాత్రమే ఈ ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి 2020 అక్టోబరు 15 వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. అయితే ఈ ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి నియమ నిబంధనలు 2020లోనే 6లో



# ఐటీ శాఖ మంత్రిని సన్మానించిన తాజా మాజీ ఎంపీపీ కొండ శంకర్



మంథని ( ప్రశ్న న్యూస్) కరీంనగర్ లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు , రాష్ట్ర%ఢ% ఐటి పరిశ్రమల శాఖా మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత వారిని కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ ఎంపీపీ కొండా శంకర్ ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా విదేశీ పర్యటన ద్వారా దాదాపు 31,500 కోట్లకు పైగా పెట్టుబడులు సాధించి నిన్న స్వదేశానికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వంక కలిసి ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందివ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల కిరణ్, జాగిరి సదానందం, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీరో రామచంద్ర ప్రభు అని గగ్గోలు పెడుతున్న మహిళలు

### గ్రామ పంచాయతీ ముందు ఖాళీ బిందెలతో నిరసన



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నెల రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు.గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోస్తున్నప్పటికీ అవి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే నీటీ సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరారు..త్రాగడానికి సైతం నీళ్లు రావడంలేదని డబ్బులు వెచ్చించి తాగడానికి నీటిని కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. నీరో రామచంద్రాఅని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వ అధికారులు వారి మొర ఆలకించడం లేదని అసహనం వ్యక్తం చేశారు రోజువారి అవసరాలకు నిరు దొరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.పిల్లలను పాఠశాలకు పంపాలంటే నీళ్ళు లేక స్నానాలు చేయించడం లేదన్నారు. సరైన వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటి బోరుబావులు ఎండిపోవడంతో గ్రామంలో నీటి నీటి ఎద్దడి ఏర్పడింది.ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని జలాల్పూర్ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు...

## డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) పట్టణంలో ఉచిత బస్సుల సౌకర్యంపై తెలంగాణ మహిళమనుల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర మహిళామణులంధరికి మీడియా సాక్షిగా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆర్టీసి బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు చేసుకోవచ్చు అని కేటీఆర్ అత్యంత జుగుప్సకరంగా మాట్లాడారు. మీ తండ్రి మీకు నేర్పిన గౌరవం, సంస్కారం ఇదేనా కేటీఆర్. ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు. గత పది సంవత్సరాలు హైదరాబాద్లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది.మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నాము. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం.

శ్రమజీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి..? ప్రజలకు ఉపయోగపడే పథకాలు మీకు నచ్చవు. ఉచిత బస్సు ప్రయాణ ఆలోచన మీకు రాలేదు. పదేండ్లు మీరు చేయలేదు. మేము చేస్తే దాని మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, మేఘమాల, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండలంఅధ్యక్షులుమల్లేష్, వెంకట్రామిరెడ్డి, నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్,రస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్,నర్సాపూర్ మండలం మహిళా అధ్యక్షులురాలు వినోద, నర్సాపూర్ మండలం ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ప్రసాద్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మాత్, నాయకులు కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు నిలిచే ప్రాంతాల్లో హోల్డింగ్ స్ట్రక్చర్లను నిర్మిస్తున్నాం

### - మున్సిపల్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రహదారులపై వరద నీరు నిల్వకుండా ఉండేలా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అధునాతన వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్లను నిర్మిస్తున్నట్లు మున్సిపల్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ పేర్కొన్నారు.వీటి నిర్మాణాలతో రహదారులపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఏర్పడుతున్న అంతరాయానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు .శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని రోడ్ నంబర్ 45, నెక్టార్ గార్డెన్, సైబర్ టవర్స్? ప్రాంతాలలో ఎస్ఎన్‌డీపీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ల( ఇంకుడు గుంతల)ను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డితో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా దుర్గం చెరువులో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్‌ను తనిఖీ చేసారు.అనంతరం దాన కిశోర్ మాట్లాడుతూ కీలకమైన ప్రధాన రహదారులపై వరద నీరు ఇంకుడు గుంతల్లోకి తక్షణమే చేరుతుందని, తద్వారా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగదన్నారు. ప్రత్యేక మోటార్లతో వీటిల్లోని వరద నీటిని సమీపంలోని నాలాలు, డ్రైన్లలోకి నింపే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ పేర్కొన్నారు. ప్రయోగాత్మకంగా తొలుత శేరిలింగంపల్లి జోన్‌లో చేపడుతున్న ఈ తరహా నిర్మాణాలను దశల వారీగా ఇతర ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. జాప్యం లేకుండా నిర్మాణాలను పూర్తి చేయాలని, నీటి మళ్లింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి, ఎస్ఎన్‌డీపీ సీఈ కిషన్, ఎస్ఈ శంకర్, డీఈఈ రమేష్ ఉన్నారు.

## పర్యాటక ప్రాంతంగా రామగిరి ఖిల్లా అభివృద్ధికి చర్యలు..

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






మంథని ( ప్రశ్న న్యూస్) జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి రామగిరి ఖిల్లా అభివృద్ధి పై రివ్యూ నిర్వహించారు. రామగిరి ఖిల్లా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, రామగిరి ఖిల్లా చరిత్ర, ప్రాముఖ్యత తదితర అంశాల పై కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పర్యాటకంగా రామగిరి ఖిల్లా అభివృద్ధి చేసేందుకు వీలుగా బేగంపేట నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి చేయడం ద్వారా మన జిల్లాలో మంచి పర్యాటక ప్రాంతం ఏర్పాటు అవుతుందని, దీనికి సంబంధించి కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, రామగిరి తహసిల్దార్ రాం చందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ నియోజక వర్గంలో శుక్రవారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మెదక్ పట్టణంతో పాటు నియోజక వర్గంలో సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో నిలిచిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అంతే కాకుండా పదేండ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి.కనీసం డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చిన పాపాన పోలేదని ఆయన ధ్వజమెత్తారు. అలాగే పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఉజ్వల భారత్




ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ శ్రీ చైతన్య పాఠశాలలో స్టార్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఉజ్వల భారత్ కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ స్వాతంత్ర్య సమర యోధులను మరియు వారి కృషిని నేటి సమాజానికి, యువతకు కళ్ళకు కట్టినట్లుగా ప్ల కార్డు పట్టుకొని నినాదాలతో సమాజాన్ని చైతన్య పరుస్తూ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఏ.జీ.యం. మహమ్మద్ అలీ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారతదేశ వెన్నుముక వంటి వారిని తెలుపుతూ పలు రకాల సూచనలు చేస్తూ వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మనదేశ పురో భివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాలందించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మన దేశ త్యాగ వీరుల గొప్పతనాన్ని గురించి అవగాహన కలిపిస్తే గొప్ప ఉత్తమ పౌరులుగా తీర్చబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఎగ్జిక్యూటివ్ డీన్ పుల్లారావు, కో ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, ఇన్చార్జులు కనకయ్య, అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావద్దు

## కొమరం భీమ్ గుత్తి కోయ గుంపులో పోలీసుల విస్తృత తనిఖీలు



ఏటూరు నాగారం(ప్రశ్న న్యూస్) గంజాయి మాదకద్రవ్యాల మత్తులో గ్రామీణ ప్రాంత యువత మగ్గుతున్నారని మత్తు పదార్థాలకు బానిస కావద్దని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమరం భీం గుత్తి కోయ గుంపులో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం లో భాగంగా మత్తును తరిమికొడదాం యువతను కాపాడుకుందాం. మత్తుతో జీవితం చిత్తు చేసుకోకండి అంటూ నినాదంతో గూడాలలో అవగాహన కల్పించారు. సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదుని. ఎవరైనా కొత్త వ్యక్తులు గూడాలలో సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పి ఆఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ పదోన్నతుల్లో నిబంధనలప్రకారం చేపట్టాలి

### వివిధ సంఘాలకు చెందిన ఉపాధ్యాయ ప్రతినిధుల డిమాండ్



ఏటూరు నాగారం (ప్రశ్న న్యూస్)దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పరిస్థితి మారింది. రాష్ట్ర ప్రభుత్వము పదోన్నతులు బదిలీల ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఐటీడీఏ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని. టిడబ్ల్యూటియు.టియస్ యుటిఫ్. టి ఆర్ టి ఫ్.ఎ టి ఫ్. సంఘాల నాయకు ప్రాజెక్ట్ అధికారిని ఏటూరునాగారం కోరడం జరిగింది. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ పదోన్నతుల విషయంలో అధికారులు అనాలోచిత నిర్ణయం వల్ల అర్హులకు పదోన్నతులు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి క్యాడర్లో 70% పదోన్నతులు, 30% డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకాలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వీటిని పట్టించుకోవడంలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ అసిస్టెంట్ అన్ని విభాగాలలోని ఆన్లైన్లో అప్షన్స్ పెట్టుకొన్న అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పదోన్నతి కల్పించాలని కోరారు.ప్రభుత్వ నిబంధనల మేరకు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు రాష్ట్ర అధ్యక్షులు వైద్య సురేందర్.ధరావత్ రాజు.వైస్ ప్రెసిడెంట్ కొక్కెర రమేష్.కృష్ణ ప్రసాద్. జబ్బ రవి. ఏటీఫ్ నాయకులు మహిపతి సంతోష్ బానోత్ శ్రీనివాస్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బాలరాజు



పోలవరం (ప్రశ్న న్యూస్ )అన్నీ వేళలా ప్రజలతో మమేకం అయ్యే మన యంగ్ డైనమిక్ యంగ్ ఏజెన్సీ టైగర్ పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజుఅచ్చియ్యపాలెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గ్రామంలో గల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామంలో గల ముఖ్యమైన సమస్యలలో వాటర్ ట్యాంక్, ఇళ్ల నిర్మాణాలు తదితర సమస్యలను లెటర్ రూపంలో ఆఫీస్ కి వచ్చి ఇవ్వగలగినట్లయితేవెంటనే ఆ సమస్యలను పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డి ఈ అయిన పొడియం సూర్యచంద్రం కుటుంబాన్ని స్నేహపూర్వకంగా కలిశారు.

## జర్నలిస్టుల దీక్షలు 14వ రోజు ఇళ్ల స్థలాలు సాధించే వరకు దీక్ష విరమింప చేసేదిలేదు : జర్నలిస్టులు



**జగిత్యాల :** ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. జగిత్యాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు దీక్షా చేపట్టిన జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలుపుతూ 14వ రోజు దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సేవ కోసమే పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయమైన కోరికను తీర్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జమాల్, తిరుపతి, శేఖర్, అబ్దుల్ సలాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలో జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## దేవినేని అవినాష్‌కు పోలీసులు షాక్

**విజయవాడ :** విదేశాలకు వెళ్లాలని అనుకున్న వైసీపీ లీడర్ దేవినేని అవినాష్‌కు పోలీసులు షాక్ ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో నిలువరించారు. దీనిపై ఒక్కసారిగా రకరకాల వాదనలు కొనసాగుతున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో ఆయన పేరు ఉంది. టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో కీలక వ్యక్తిగా ఉన్న దేవినేని అవినాష్ గురువారం రాత్రి దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయన ఏ ఉద్దేశంతో వెళ్లాలనుకున్నారో తెలియడం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగాని ఈ సమాచారాన్ని శంషాబాద్ సెక్యూరిటీ సిబ్బంది మంగళగిరి పోలీసులకు అందించారు. విషయాన్ని తెలుసుకున్న మంగళగిరి పోలీసులు అవినాష్ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదు. ఆయన ప్రయాణానికి పర్మిషన్ లేదని అనుమతి ఇవ్వొద్దని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారం చేరవేశారు. దీంతో ఫారెన్ ఫ్లైట్ ఎక్కేందుకు అవినాష్‌కు రెడ్ సిగ్నల్ పడింది. అధికారులు అనుమతివ్వకపోవడంతో ఆయన వెనక్కి వచ్చేశారు.

### పారిపోయే ప్రయత్నమన్న టీడీపీ సానుభూతిపరులు

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్‌ను విచారించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆయన కోర్టులకు వెళ్లి దీనిపై స్టే తెచ్చుకున్నారు. దీంతో ఆయన విదేశాలకు పారిపోతారనే అనుమానంతో లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ లుక్ అవుట్ అదేశాలు ఉండటంతో ఆయన్ని ఎయిర్‌పోర్టులో అధికారులు పట్టుకున్నారు. సమాచారన్ని లుక్ అవుట్ నోటీసులు ఇచ్చిన పోలీసులకు అందజేశారు. దీనిపై టీడీపీ సోషల్ మీడియా చాలా సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. దేవినేని అవినాష్ విదేశాలకు పారిపోయేందుకు ప్లాన్ చేశారని ట్రోల్ చేస్తోంది. ఆ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తి ప్లాన్ భగ్నం చేశారని అంటున్నారు.

### కోర్టు ఉత్తర్వులతో ఆగిన విచారణ

టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌పై దాడి కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి, తలశిల రఘు, అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నాయి. దీనిపై కోర్టుకు వెళ్లిన వీళ్లంతా ఊరట పొందారు. మళ్లీ ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు చెప్పింది. దీంతో వారిని విచారణకు పిలవకుండా కోర్టు ఆదేశాల కోసం పోలీసులు చూస్తున్నారు. 2021 అక్టోబర్ 19న గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్రం కార్యాలయంపై దాడి జరిగింది. వైసీపీ నేతల ఆధ్వర్యంలోనే ఈ దాడులు జరిగాయని అప్పట్లో టీడీపీ పోలీసులకు ఫిర్యాదు చేసినా నాటి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దాడిని సీరియస్‌గా తీసుకుంది. విచారణలో వేగం పెరిగింది. నాటి ఘటనపై సిట్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం సీనియర్ ఐపీఎస్ అధికారి ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. మరోవైపు మంగళగిరి పోలీసులు కూడా విచారణ స్పీడప్ చేశారు. రెండు వైపుల విచారణ వైసీపీ నేతలను పరుగులు పెట్టిస్తోంది. ఇప్పటికే దాడితో ప్రత్యక్ష సంబంధం ఉన్న వారిని అరెస్టు చేశారు. వారికి ఈ మధ్య బెయిల్ కూడా వచ్చింది. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి, తలశిల రఘు, అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఉండటంతో కోర్టును ఆశ్రయించి ఊరట పొందారు.

## మహానగరంపై మత్తు మరక

**హైదరాబాద్ :** గంజాయి, డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపినా సరే..! మహానగరంపై మత్తు మరక చెరిగిపోవడంలేదు. వారం రోజులుగా ఎక్కడో ఓ చోట పట్టుబడుతూనే ఉంది. తాజాగా మారోసారి డ్రగ్స్ పట్టుబడటం కలకలం సృష్టించింది. ఈసారి దొరికింది రాజస్థాన్‌కు చెందిన బడా గ్యాంగ్. మత్తును చిత్తు చేద్దాం.. డ్రగ్స్ రహిత తెలంగాణను సాధిద్దాం. ఈ స్లోగన్‌తో ఓవైపు తెలంగాణ సర్కార్ యుద్ధం చేస్తుంటే, మరోవైపు మత్తు ముఠాలు హద్దులు లేకుండా ప్రవర్తిస్తున్నాయి. ఎంతలా నిఘా పెట్టినా.. ఎన్ని వార్నింగ్‌లు ఇస్తున్నా.. ఎన్ని కేసులు పెడుతున్నా.. చివరాఖరకు చిప్ప కూడు పెడుతున్నా సరే.. కొందరి ప్రవర్తన మారడం లేదు. హైదరాబాద్‌లో వారం రోజులుగా నిత్యం ఎక్కడో ఓ చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. తాజాగా హైదరాబాద్ సైబర్ సిటి పరిధిలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. గచ్చిబౌలిలో ఎస్‌వోటీ పోలీసులు తనిఖీలు చేస్తుండగా డ్రగ్స్ తరలిస్తున్న స్మగ్లర్లు పట్టుబడ్డారని పోలీసులు? తెలిపారు. నిందితుల దగ్గర నుంచి 620 గ్రాముల హెరాయిన్ దొరికిందని పేర్కొన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ విలువ మార్కెట్లో రూ. 4.34 కోట్లు ఉంటుందని వివరించారు. ఈమేరకు ఎస్‌వోటీ పోలీసులు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సమూలంగా నిర్మూలించేందుకు టాస్క్ ఫోర్స్, ఎస్‌వోటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్టులతోపాటు ప్రధాన కూడళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వాహనాలను, అనుమానితులను ఆపి తనిఖీ చేస్తున్నారు. శుక్రవారంతెల్లవారుజామున ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో నిర్వహించిన సోదాల్లో డ్రగ్ స్మగ్లర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి హైదరాబాద్ మహానగరానికి డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నలుగురు రాజస్థాన్‌కు చెందిన వారని పోలీసులు తెలిపారు. ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు కేటుగాళ్లు. విషయం తెలిసిన పోలీసులు పక్కా ప్రణాళికతో అక్కడకు చేరుకుని.. డ్రగ్ ఫెడ్లర్‌లకు విక్రయిస్తుండగా ఎనిమిది మందిని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గంజాయిని విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చెక్ పోస్ట్‌ల దగ్గర తనిఖీలు చేస్తుంటే, రోజూ గంజాయి వాసన కంపు కొడుతోంది.

## తుంగభద్ర గేటు ఏర్పాటు

**కర్నూలు :** కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో ఇటీవల కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అత్యంత సాహసంతో కూడిన ఈ తాత్కాలిక గేటు ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది సక్సెస్ అయితే.. దేశ ఇంజినీరింగ్ చరిత్రలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కాబోతోందని అంటున్నారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా.. 75 టన్నుల బరువు ఉన్న ఈ తాత్కాలిక గేటు ఐదు దశల్లో అమర్చేందుకు ప్లాన్ చేశారు. మొదటి దశలో నాలుగు అడుగుల ఎత్తులో మూడు యూనిట్లను ఒకదానికొకటి అతికించి అమర్చనున్నారు.

జిందాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రెండు క్రేన్ల సాయంతో 60 అడుగుల వెడల్పు.. 20 అడుగుల ఎత్తులో తాత్కాలిక గేటు అమర్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన విడివిడి భాగాలను డ్యామ్ దగ్గరకు తీసుకురాగా.. ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. తాత్కాలిక గేటును అమర్చే క్రమంలో సుమారు 20 అడుగుల నీటిలోకి క్రేన్ ద్వారా నిపుణులను పంపారు. కానీ.. నీటి ప్రవాహం కారణంగా పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పనులు నిలిపివేశారు. అయితే.. ఇంజనీరింగ్ బృందం చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుంగభద్ర డ్యామ్ నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక.. తుంగభద్ర డ్యామ్ నుంచి ఇప్పటికే 70 టీఎంసీల నీరు వృథాగా కిందికి వెళ్తోంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సేవలు మెరుగు పరచాలి

**– రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డా. రవీందర్ నాయక్**



**జగిత్యాల :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సేవలు మెరుగు పరచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ తో కలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు మోతే ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రూపొందించిన వివిధ కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో అమలు,ప్రత్యక్షంగా పర్యటించి తెలుసుకొంటూ, తగిన చర్యలు తీసుకోవడం ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల గూర్చి సమీక్ష నిర్వహించారు.. ముఖ్యంగా కాలానుగున వ్యాధుల పట్ల సంసిద్ధత మరియు ప్రతిరోజు వస్తున్న ఓపి వివరాలు అందులో జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులు యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుతున్న ల్యాబ్ సేవలు, సాధరణ ప్రసవాల గురించి ఆడిగి తెలుసుకున్నారు. . ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వివిధ ఆరోగ్య సేవలో విషయంలో పూర్తి సంతృప్తి వ్యక్తపరుస్తూ,సేవలను మరింత మెరుగు పరుచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పసవ సేవలను మెరుగు పరచాలని తెలిపారు. ఆనంతరం ఆరోగ్య సంచాలకులు జిల్లా కేంద్రంలో, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

,ఆరోగ్య సేవల అమలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమియుద్దీన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ,డాక్టర్ జైపాల్ రెడ్డి, డా. అర్చన, యన్ హెచ్.యం డి.పి.ఓ టి రవీందర్, ఎ ఎం.ఓ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్సీగా బోత్స

**– ధృవీకరణ పత్రం అందజేత**

**విశాఖపట్నం** ఉమ్మడి విశాఖజిల్లాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బొత్సకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. దీంతో మాజీ మంత్రి, మాజీ ఎమ్మె ల్యే కాస్త ఎమ్మెల్సీ బొత్స అయ్యారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన తొలి ఎన్నిక కావడం.. ఇందులో వైసీపీ గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి.

## మాజీమంత్రులందరూ వచ్చి అన్నా క్యాంటీన్లో భోజనం చేయండి

**– ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం :** అన్నా క్యాంటీన్లపై విమర్శలు చేస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రులు అంబటి రాంబాబు ఒకసారి అన్నా కాంటీన్ కి వచ్చి భోజనం చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లపై చౌకబారు విమర్శలు చేయొద్దని ఆయన హితవు పలికారు. తాడేపల్లిగూడెం లోని తాలూకా ఆఫీస్ సెంటర్, బలుసులమ్మ గుడి, కాపు కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న మూడు అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2014లో తాను మున్సిపల్ చైర్మన్ అయిన తర్వాత మూడు అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేసే అదృష్టం దక్కిందని గత ప్రభుత్వం పేదవాడి భోజనాన్ని దూరం చేసిన సందర్భంలో మరోసారి పునః ప్రారంభం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

తాడేపల్లిగూడెం పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లలో 1050 మంది ప్రజలకు అల్పాహారంతో పాటు మధ్యాహ్నం సాయంత్రం భోజనం కూడా అందించేందుకు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ఒక పూట క్యాంటీన్ కయ్యే 10,500 రూపాయలను ఆయన మున్సిపల్ కమిషనర్ కు అందించారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో వేడుకలు పుట్టినరోజు వేడుకలకు సందర్భంగా పదివేల 500 రూపాయలు మున్సిపల్ కమిషనర్ లేదా జిల్లా కలెక్టర్ పేరున డిడి తీస్తే వారి పేరుపై అన్నా క్యాంటీన్లో ఒక పూట పేదవారికి భోజనం అందుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం నుంచి తొలిసారిగా మొదలు పెడుతున్నామని ఈ కార్యక్రమం రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలని కూడా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ పోయిందని ఫోన్ చేస్తే మద్యం మత్తులో బూతులు తిట్టిన విద్యుత్ ఉద్యోగి

**వరంగల్** వరంగల్– కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులోని సబ్ స్టేషన్ పరిధిలో ఓ వినియోగదారుడు కరెంట్ పోయిందని ఫోన్ చేస్తే బూతులు తిట్టిన విద్యుత్ ఉద్యోగి.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో కాశీబుగ్గ లోని వినియోగ దారుడు కరుణాకర్ రెడ్డి విద్యుత్తు అధికారులకు ఫోన్ చేసి కరెంటు పోయిందని సమాచారం ఇచ్చాడు. దీంతో అధికారి వినియోగ దారుడిని మద్యం మత్తులో బూతులు తిట్టాడు.

## సామూహిక వరలక్ష్మి వ్రతాలు

పట్టణంలోని శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.. ఇందులో భాగంగా కళ్యాణ మండపంలో ఉత్సవమూర్తి అమ్మవారిని ఉంచి సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆలయ అర్చకులు ఇందూరి మధుసూదనా చారి శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్ సేనాపతి కృష్ణచంద్ర ల వైదిక నిర్వహణలో నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణమాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. భక్తుల ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఉచిత అన్నదాన కార్యక్రమానికి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల గంగాధర్, చౌటుకూరి అంజయ్య,ఇల్లెందుల వెంకట్రాములు,వెంకటేశ్వరరావు, గంగాధర్, సతీష్, భూమయ్య, పురుషోత్తం, అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్, సేనాపతి కృష్ణచంద్ర,భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయం మొత్తం తిరిగి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకొని ఉండేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి వచ్చే రహదారి నిర్మానం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణనీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని, డార్మిటరీ లేకపోవడంతో తరగతి గదిలోనే ఉంటున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 15 బాత్రూంలు,15 మరుగుదొడ్లు నిర్మించాలని, విద్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు అమర్చాలని ప్రిన్సిపాల్ మాధవి జిల్లా కలెక్టర్ ను కోరగా విద్యాలయానికి రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా మరుగుదొడ్లు, బాత్రూంల నిర్మాణానికి మరియు విద్యాలయ ఆవరణలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం డార్మెంటరీని సందర్శించి విద్యార్థుల వంట కొరకు ఉపయోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, కోడిగుడ్లు ఇతర వంట సామాన్లను మరియు పరిశుభ్రతను పరిశీలించారు. రోజు ఏ రకమైన వంటలు విద్యార్థులకు వండి పెడుతున్నావని వంట మనిషిని అడిగి తెలుసుకుని శుభ్రంగా వంటలు చేసి వేడివేడిగా విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ అన్నం తినక ముందు తిన్న తర్వాత కచ్చితంగా చేతులను కడుకోవాలని, ఆహారాన్ని వృధా చేయకుండా మీకు వడ్డించిన మొత్తం ఆహారాన్ని తినాలని, ఆహారం రుచికరంగా లేకుంటే ప్రిన్సిపాల్ కు చెప్పాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ శుభ్రంగా వండి వేడిగా వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సరిగా ఆహారం తినకపోతే శారీరకంగా సరిగా ఎదగరు కాబట్టి వారు కచ్చితంగా ఆహారం తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ హరికిరణ్ కుమార్, ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఈడబ్ల్యూ ఐడిసి ఏఈ షఫీ తదితరులు ఉన్నారు.

## 6వ స్నాతకోత్సవానికి ఏపీ నిట్ ముస్తాబు




**తాడేపల్లిగూడెం:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్) 6వ స్నాతకోత్సవానికి ముస్తాబైంది. ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 17న మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించే వేడుకకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. 2020 -24 విద్యా సంవత్సరంలో బీటెక్ నాలుగేళ్ల ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేసుకున్న 527 మంది విద్యార్థులకు (బాలురు 405, బాలికలు122) డిగ్రీలు అందజేయనున్నారు. వీరితోపాటు రెండేళ్ల ఎంటెక్ కోర్సును పూర్తి చేసిన15 మంది (బాలురు 10, బాలికలు 5) విద్యార్థులకు డిగ్రీలు, 25 మంది పరిశోధనా విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేయనున్నారు. సంస్థల్లో మొత్తం 8 కోర్సులను నిర్వహిస్తుండగా ఆయా కోర్సుల్లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన ఒక్కొక విద్యార్థి చొప్పున 8 మందికి, బ్యాచ్ వారీగా అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థికి ఇనిస్టిట్యూట్ తరఫున బంగారు పతకాలను అందజేయనున్నారు. ముఖ్య అతిథి వీరే...ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్. మూర్తి అధ్యక్షతన నిర్వహించే ఈ పండుగకు హిమాచల్ ప్రదేశ్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్సు చైర్మన్, ఐ ఐ టి అల్యూమిని కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి శర్మ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఏపీ నిట్ డైరెక్టర్ ఇనిస్టిట్యూట్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ను అందజేయనున్నారు. బంగారు పతకాలు వీరికే.....కోర్సులవారీగా అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించి బంగారు పతకాలను అందుకునే విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. బయో టెక్నాలజీకి చెందిన రామిరెడ్డి వెంకట సాయిరెడ్డి 9.62 గ్రేడ్ పాయింట్లు, కెమికల్ ఇంజనీరింగ్ కి చెందిన మంకాల కార్తీక్ 9.44, సివిల్ ఇంజనీరింగ్ కి చెందిన గుబ్బల హారిక 9.12, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కి చెందిన సలాడీ వెంకట శశి భూషణ్ 9.83, ఈఈఈకి చెందిన టంకాల దీప్తి సాయి 9.09 , ఈసీఈకి చెందిన రెడ్డి వీర వెంకట సాయి కృష్ణ అనిల్ 9.27, మెకానికల్ ఇంజనీరింగ్ చెందిన మంత్రిప్రగడ సాయి అఖిల్ 9.56, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ కి చెందిన గంటా మోహిత్ యాదవ్ 8.83 గ్రేడ్ పాయింట్లు సాధించారు. బ్యాచ్ లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన సలాడి వెంకట శశిభూషణ్ ఇనిస్టిట్యూట్ తరఫున కోర్సువారీగాను రెండు బంగారు పతకాలను అందుకొనున్నారు.

## ఆకాశాన్ని తాకిన పూల ధరలు

**– ప్రజల భక్తిని.. అవసరాలను క్యాష్ చేసుకుంటున్న వ్యాపారస్తులు**



శ్రావణ మాసంలో వరుస శుభకార్యాలు, వరలక్ష్మి వ్రతం కారణంగా పూల ధరలు మూడింతలు పెరిగాయి. దీనికి వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడమూ ప్రభావం చూపుతోంది. గత నెలలో మల్లెల ధర కేజీ రూ 550లు ఉండగా ఇప్పుడు రూ 1,500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ 200 నుంచి రూ 350, పసుపు చామంతి రూ 150 నుంచి రూ 400, కనకాంబరంరూ 100 నుంచి రూ 300, లిల్లీ రూ 150 నుంచి రూ 500, జాజులు రూ 300 నుంచి రూ 1,200కు చేరాయి. దీంతో కొనలేక.. కొనక తప్పలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాప్రశ్న


### జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల

# షెడ్యూల్ విడుదల

అక్కడ ఎన్నికలు జరిగాయి. మొత్తం 90 శాసనసభ నియోజకవర్గాలున్న హరియాణాలో ఒకే విడతలో ఎన్నికలు జరగున్నాయి. అక్టోబరు 1న పోలింగ్ నిర్వహించి జమ్మూ కశ్మీర్‌తో పాటు ఫలితాలను విడుదల చేయనున్నారు. హరియాణా అసెంబ్లీకి నవంబరు 6తో గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ గడువులోగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. హరియాణాలో మొత్తం 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపింది. సెప్టెంబరు 5న ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. చివరి తేదీ సెప్టెంబరు 12 కాగా సెప్టెంబరు 16 ఉపసంహరణకు గడువు.కాగా, కశ్మీర్‌లో సెప్టెంబరు 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాదు, గత నెల కశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రహోదాను పునరుద్ధరించి, త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. ఎన్నికల సంఘం జమ్మూ కశ్మీర్‌లో పర్యటించి భద్రత సహా ఏర్పాట్లును సమీక్షించింది. ఇక, అమర్‌నాథ్ యాత్ర ముగిసిన మర్నాడు ఆగస్టు 20న ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 87 లక్షల మంది ఓటర్లు ఉండగా వీరిలో కొత్త ఓటర్లు 3.70 లక్షల మంది. అత్యధిక సంఖ్యలో యువ ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు.మార్పును కోరుకుంటోన్న కశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తును సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇటీవల తాము ఆ రాష్ట్రంలో పర్యటించినప్పుడు త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరారని చెప్పారు. 'ప్రజలు మార్పును కోరుకోవడమే కాకుండా ఆ మార్పులో భాగం కావాలని కూడా నిరూపిస్తున్నారు.. ఆశ, ప్రజాస్వామ్యం సంగ్రహావలోకనం ప్రజలు ఆలోచనను మార్చాలని కోరుకుంటున్నట్లు చూపిస్తుంది వారు తమ విధిని తామే రాయాలనుకుంటున్నారు. ప్రజలు బుల్లెట్ల కంటే బ్యాలెట్లను ఎంచుకున్నారు లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇది తేటతెల్లమయ్యింది పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు ' అని వ్యాఖ్యానించారు.

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

చెబుతుండగా రేవంత్ సర్కార్ అన్నీ దొంగ లెక్కలే చెబుతోందని ప్రతిపక్షం మండిపడుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.రైతులకు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులను పూర్తిగా మోసం చేసిందని కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రూ.40 వేల కోట్ల రుణమాఫీ అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎంత రుణమాఫీ చేసింది అని ఆయన ప్రశ్నించారు. ఇన్‌కమ్ టాక్స్ కట్టారని రేషన్ కార్డు లేదని చాలామంది రైతులకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ఒక్క రైతు వేదికలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రుణమాఫీ చేసింది నిజమే అయితే ఆయన సొంత జిల్లా, సొంత నియోజకవర్గం, సొంత గ్రామానికే మీడియాతో కలిసి వెళ్దామని అధికారులు, సెక్యూరిటీ లేకుండా కేవలం మీడియా, సీఎం, తాను మాత్రమే వెళ్దామని అన్నారు. ఒకవేళ ఆ గ్రామంలో 100 శాతం రుణమాఫీ అయిందని తేలితే అక్కడే రాజీనామా సమర్పిస్తానని తేల్చి చెప్పారు. రాజకీయ సన్యాసం తీసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నానని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికే రైతు రుణమాఫీ అంశంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధం జరుగుతున్న వేళ తాజాగా కేటీఆర్ మరో సవాల్ విసరడం గమనార్హం.

# ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం

ఉన్న ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోకి దింపలేదు. పూర్తి స్థాయిలో సంఖ్యాబలం లేకపోవటంతో పాటుగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు దూరంగా ఉండాలని కూటమి నిర్ణయించుకుంది. ఇదే సమయంలో బొత్స మీదకు పోటీగా నామినేషన్ వేసిన స్వతంత్ర అభ్యర్థి షఫీ ఉల్లా కూడా తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీగా బొత్స ఎన్నిక ఏకగ్రీవమైంది. మరోవైపు ఎమ్మెల్సీగా ఎన్నిక కావటంపై బొత్స సత్యనారాయణ స్పందించారు. శ్రావణ శుక్రవారం రోజు ఎమ్మెల్సీగా అధికారికంగా ధ్రువపత్రం అందుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.శ్రావణ శుక్రవారం కావటంతో మహిళలంతా అమ్మవారిని పూజ చేసుకుంటారన్న బొత్స అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసేందుకు అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. తాను ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన రాజకీయ పార్టీలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రావణ శుక్రవారం మంచిరోజు కావున గెలిచినట్లు సర్టిఫికెట్ తీసుకున్నానన్న బొత్స త్వరలోనే రాజకీయ అంశాలపై మాట్లాడతానని చెప్పారు. భవిష్యత్తులో విశాఖ జిల్లా అభివృద్ధికి అందరిని కలుపుకుని వెళ్తానని స్పష్టం చేశారు.మరోవైపు వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన వంశీకృష్ణ యాదవ్ జనసేనలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. పార్టీ మారటంతో ఆయనపై వైసీపీ ఫిర్యాదు చేయగా ఎమ్మెల్సీగా అనర్హత వేటుపడింది. ఈ స్థానంలో ఎన్నికలు నిర్వహించగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. మరోవైపు బొత్స సత్యనారాయణను ఏపీ శాసనమండలిలో విపక్ష నేతగా నియమిస్తారనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం శాసనమండలిలో విపక్ష నేతగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఉన్నారు. అయితే అప్పిరెడ్డి స్థానంలో బొత్సను వైఎస్ జగన్ నియమిస్తారనే వార్తలు వస్తున్నాయి. మరి ఈ అంశం మీద వైఎస్ జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేదీ చూడాలి మరి.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం భేటీ గురించి సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న జీఎల్‌సీలో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించినట్లు చంద్రబాబు చెప్పారు. సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్‌షిప్ ఆన్ కాంపిటీటివ్‌నెస్‌లో టాటా భాగస్వామిగా ఉంటుందని వివరించారు.ఇక విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని చంద్రబాబు తెలిపారు. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ట్వీట్లో తెలిపారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో ఛైర్మన్‌గా ఉంటారని చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సలహాలు, సూచనలు, ప్రణాళికలు అందించనుంది. ఈ టాస్క్‌ఫోర్స్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ఛైర్మన్‌గా ఉంటే టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. 2047 నాటికి ఏపీని పారిశ్రామికంగా నంబర్ వన్ చేసే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం విజన్ 2047 రూపొందిస్తోంది.

### ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కో ఛైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 కోసం ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనుంది. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా ఈ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్‌కు టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ కో ఛైర్మన్‌గా ఉంటారు. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ప్రకటించారు. శుక్రవారం టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చించారు. ఏపీలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్‌లైన్స్ విస్తరణ అంశాలపైనా ఆయనతో చర్చించారు. ఏపీలో సోలార్, టెలీకమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటుపైనా చర్చించారు.అనంతరం సీఐఐ ప్రతినిధుల బృందం కూడా చంద్రబాబుతో భేటీ అయ్యింది. ఏపీ ప్రభుత్వం త్వరలోనే నూతన పారిశ్రామిక విధానం తీసుకు రానుంది. ఈ విధానం గురించి చంద్రబాబు సీఐఐ ప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఏపీలో పెట్టుబడుల ఆకర్షణకు తీసుకోవాల్సిన చర్యలపైనా వారితో చర్చించారు.

ఇక అమరావతిలో సిఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం భేటీ గురించి సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న జీఎల్‌సీలో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించినట్లు చంద్రబాబు చెప్పారు. సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్‌షిప్ ఆన్ కాంపిటీటివ్‌నెస్‌లో టాటా భాగస్వామిగా ఉంటుందని వివరించారు.ఇక విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని చంద్రబాబు తెలిపారు. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ట్వీట్లో తెలిపారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో ఛైర్మన్‌గా ఉంటారని చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సలహాలు, సూచనలు, ప్రణాళికలు అందించనుంది. ఈ టాస్క్‌ఫోర్స్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ఛైర్మన్‌గా ఉంటే టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. 2047 నాటికి ఏపీని పారిశ్రామికంగా నంబర్ వన్ చేసే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం విజన్ 2047 రూపొందిస్తోంది.

# కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం

బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని మొదట కాంగ్రెస్ నేతలు ఆరోపించగా తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అంటూ రెండు పార్టీల నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్‌కు ఏఐసీసీకి పంపిస్తారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా కేటీఆర్‌ను నియమిస్తారని ఇక కల్వకుంట్ల కవితకు రాజ్యసభ సీటు ఖాయం చేస్తారని బండి సంజయ్ తెలిపారు. తాజాగా మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్‌లది అని పేర్కొన్నారు. ఇక ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయ్యి ఢిల్లీలోని తీహార్ జైలులో కస్టడీలో ఉన్న కల్వకుంట్ల కవిత బెయిల్‌కు బీజేపీకి ఏం సంబంధం ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తే కవితకు బెయిల్ వస్తుందనడం మూర?త్వమని బండి సంజయ్ మండిపడ్డారు. కవిత బెయిల్ విషయంలో బీజేపీపై కాంగ్రెస్ పార్టీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు అరెస్ట్ చేయట్లేదని ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రశ్నించారు.మరోవైపు బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తారు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ ప్రచారంలో నిజం లేదని.. అవన్నీ ఊహాజనితమని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారంలో భాగమని మండిపడ్డారు. బీజేపీలో అలాంటి చర్చనే ప్రస్తావనకు రాలేదని అది జరగదని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. ఇక తెలంగాణలో రైతులకు రుణమాఫీ పూర్తిగా జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటన మొత్తం బోగస్ అని తెలిపారు. రాష్ట్రంలో రుణమాఫీ రూ. 72 వేల కోట్లు ఉండగా విధివిధానాల పేరుతో దాన్ని రూ.34 వేల కోట్లకు కుదించారని ఆరోపించారు. హైడ్రా పేరుతో జరుగుతోన్న హైడ్రామాను ఆపాలని అక్రమ కట్టడాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాలు జరగకుండా చూడాలని హితవు పలికారు.

### ఎమ్మెల్సీలుగా ప్రొ కోదండరాం,

# ఆమీర్ అలీఖాన్ ప్రమాణం

బాధ్యతగా భావించి పనిచేస్తానని చెప్పారు.

**- సుప్రీంకోర్టు తీర్పుతో మార్గం సుగమం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జులైలో దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ తమిళిసై రద్దు చేయడం జరిగింది. దీంతో ఆ స్థానాల్లో ఆ తర్వాత ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారం స్టే ఇచ్చింది. కొత్తవారి నియామకాన్ని నిలిపివేయాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. నియామకాలలో కలగజేసుకోలేమని తేల్చిచెప్పింది. దీంతో వీరి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమం అయింది.కోదండరాం సార్‌గా సుపరిచితుడైన ముద్దసాని కోదండరాం 1955 సెప్టెంబర్ 5న ముద్దసాని వెంకటమ్మ, ఎం.జనార్దన్ రెడ్డి దంపతులకు జన్మించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నెన్నెల మండలం జోగాపూర్ ఆయన స్వగ్రామం. హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ, ఓయూలో పొలిటికల్ సైన్స్ విభాగంలో పీజీ, జేఎన్‌యూలో ఎంఫిల్ పూర్తి చేశారు. 1981లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉద్యోగం రావడంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్డీ మధ్యలో ఆపేశారు. ఓయూలో సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా పనిచేసిన కోదండరాం.. దివంగత ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సహా అనేక మంది ప్రముఖ తెలంగాణవాదులతోనూ కలిసి పనిచేశారు. ఆదివాసీల హక్కులపై దివంగత నేత బాలగోపాల్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావులతో కలిసి ఆయన పని చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ జేఏసీ చైర్మన్‌గా అన్ని పార్టీలను ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించారు. క్రియాశీలంగా పని చేశారు.

**జర్నలిజంలో విశేష కృషి చేసిన ఆమీర్ అలీఖాన్**

జర్నలిజంలో విశేష సేవలందించిన ఆమీర్ అలీఖాన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీసీఏ, తరువాత సుల్తాన్%-%ఉల్%-%ఉలూమ్ కాలేజీ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఎంబీఏ చేశారు. ఆయన సియాసత్ ఉర్దూ దినపత్రిక రెసిడెంట్ ఎడిటర్ జాహెద్ అలీఖాన్ కుమారుడు. ప్రస్తుతం సియాసత్‌లో న్యూస్ ఎడిటర్‌గా కొనసాగుతున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సియాసత్ పత్రిక ఖతర్ దేశానికి కూడా విస్తరించింది. పలు అంతర్జాతీయ ఈవెంట్లను కవర్ చేయడానికి ప్రధానమంత్రి, రాష్ట్రపతిల వెంట విదేశీ పర్యటనలకు వెళ్లారు. 1973 అక్టోబర్ 18న హైదరాబాద్‌లో జన్మించిన ఆమీర్ అలీ ఖాన్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆయనకు ఉర్దూతో పాటు ఇంగ్లీష్, హిందీ, అరబిక్, తెలుగు భాషలు తెలుసు.

# ఎల్ఆర్ఎస్‌పై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

విడుదల చేసినప్పటికీ.. వాటికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ఈ ఏడాది జనవరిలో ప్రారంభం అయినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇప్పటి వరకు మొత్తం 4,28,832 దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు స్పష్టం చేసింది.ఇక ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి 60,213 దరఖాస్తులకు ఆమోద ముద్ర పడగా వాటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.96.60 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దాదాపు 75 శాతం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారులు పూర్తి వివరాలు సమర్పించలేదని ప్రభుత్వం తెలిపింది.

దరఖాస్తులకు తగిన పత్రాలు సమర్పించలేదని ఇప్పటికే ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్నవారికి ఇప్పటికే తెలియజేసినట్లు పేర్కొంది. అయితే ఆ సర్టిఫికేట్లను సదరు దరఖాస్తుదారులు ఇంకా అప్‌లోడ్ చేయకపోవడంతో వాటిని ఇప్పటివరకు ప్రాసెస్ చేయలేకపోయినట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. అయితే డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసేందుకు దరఖాస్తుదారులకు అవకాశం కల్పించామని సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికెట్, లే అవుట్ కాపీలను అప్‌లోడ్ చేయవచ్చని పురపాలకశాఖ తెలిపింది. దరఖాస్తుదారులు తమ ఫోన్ నంబర్, అడ్రస్ సహా ఇతర వివరాల ఆధారంగా లాగిన్ అయి మొబైల్ నెంబర్‌కు వచ్చిన ఓటీపీ ఆధారంగా దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చని పేర్కొంది.

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా హెల్ప్‌డెస్కుల ద్వారా తీర్చుకోవచ్చని సూచించింది.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నని అన్నారు. భవిష్యత్‌లో కూడా బీఆర్ఎస్ అలానే కొట్లాడుతుందన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని చెప్పుకొచ్చారు. దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సీరియస్ యాక్షన్ తీసుకుంటాని హెచ్చారించారు.

### ముఖ్యమంత్రి నోటి వెంట విలీనం మాట

కేటీఆర్ ఇచ్చిన క్లారిటీతో విలీనం చర్చకు ఫుల్‌స్టాఫ్ పడింది. అయితే ఇప్పుడు మరోసారి రేవంత్ రెడ్డి బిగ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో మరోసారి చర్చకు తెరలేచింది. ఇంత వరకు చిన్నాచితకా నేతలో ఇతర వ్యక్తులో కామెంట్స్ చేస్తూ వచ్చారు.అయితే ఇప్పుడు ఏకంగా సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ చర్చ మొదలైంది. దీనిపై బీఆర్ఎస్ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి.

# షార్ నుంచి విజయవంతంగా ఎస్ఎస్ఎల్వీ డీ3 ప్రయోగం

ఎస్ఆర్%-%0 డెమోశాట్ అనే చిన్న తరహా ఉపగ్రహాలను మోసుకెళ్లింది. వీటనిని సర్క్యూలర్ ఆర్బిట్‌లో ఉంచింది. ఈ ఉపగ్రహాలు రక్షణ రంగంతో పాటు ఇతర రంగాలకు సర్వీస్ అందించబోతున్నాయి. 119 టన్నుల బరువు కలిగి 34 మీటర్లు పొడువు 2 మీటర్లు వెడల్పు ఉన్న ఎస్ఎస్ఎల్వీ డీ3 రాకెట్ ప్రయోగం మొదటి దశలో 87 టన్నుల ఘన ఇంధనాన్ని ఉపయోగించారు. దీన్ని కేవలం 124 సెకన్లలో పూర్తి చేశారు. తర్వాత 7.7 టన్నుల ఘన ఇంధనంతో 384.2 సెకన్లకు, మూడో దశను 4.5 టన్నుల ఘన ఇంధనంతో 674.9 సెకన్లకు పూర్తి చేశారు. నాల్గో దశలో 175.5 కేజీల బరువు ఉన్న ఈఓఎస్%-%08 మొదటిగా కక్ష్యలో ప్రవేశ పెట్టింది. తర్వాత ఎస్ఆర్%-%0 డెమోశాట్ ఉపగ్రహాన్ని లియో అర్బిట్‌లో ప్రవేశ పెట్టింది.

# జలమండలి ఎండి పర్యటన

**హైదరాబాద్** హైదరాబాద్ రామంతపూర్ నుండి ఉప్పల్ వరకు ఏడు కిలోమీటర్ల మేర జలమండలి ఎండి అశోక్ రెడ్డి పర్యటించారు. ఎండి మాట్లాడుతూ సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంటున్న సివరేజ్ నెట్వర్క్ మేజర్ సమస్య. 50 ఏళ్లు 100 ఏళ్ళు నాటి పైప్ లైన్స్ కారణంగా సమస్యలున్నాయి. ఉప్పల్, రామంతపూర్ లో సుమారు 15, 20 సంవత్సరాల క్రితం పైపులైన్లు. ప్రతిరోజు సమస్య కి ప్రియారిటి ఇస్తూనే .. నిధులతో ఆ సమస్య రాకుండా ఏం చేయాలి లాంగ్ టర్మ్ లో శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నాం. ఎస్టిపి రెడీగా ఉంది లైన్ బ్లాక్ అవుతుంది త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.

# పోషణ ఆరోగ్య జాతరపై సమీక్ష..

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో త్వరలో నిర్వహించనున్న పోషణ ఆరోగ్య జాతర పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యునిసెఫ్ ప్రతినిధులతో కలిసి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మెప్మా ఐకెపి శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాత, నాటిక వంటి కార్యక్రమాలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, యునిసెఫ్ అధికారులు డాక్టర్ క్యాతీ తివారి, బి.వి.సుబ్బారెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఓ సునిత, డిఎంహెచ్.ఓ సుజాత, మెడికల్ ఆఫీసర్ సౌమ్య, పంచాయతీ రాజ్ ఏఓ ఫరీదుద్దీన్, ఎంపీడీవో, ఎంపీఓ, సిడిపిఓలు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

**మానకొండూరులో పాఠశాల పరిశీలన:**

పోషణ ఆరోగ్య జాతర నిర్వహణకు గాను మానకొండూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఇదే పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్ర సొంత భవనాన్ని కూడా పరిశీలించారు. ఆరోగ్య పోషణ జాతర నిర్వహణకు ఉన్న సౌకర్యాలను గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోషణ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మానకొండూర్ తహసిల్దార్ రాజేశ్వరి ఉన్నారు.

# మెరిట్ విద్యార్ధులకు కలెక్టర్ అభినందన

**విశాఖపట్నం** రాబోయే రోజుల్లో ఐఐటి, ఎన్ఐటిల్లో విశాఖ విద్యార్థులే ఉండాలని,ఆ దిశగా చదువులో ముందుకు వెళ్లాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. 10వ తరగతిలో 575కు పైగా మార్కులు సాధించిన వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 62 మంది విద్యార్థుల అభినందన కార్యక్రమం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖలో అతి పెద్ద ప్రభుత్వ గృహాన్ని సందర్శించేందుకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గుణ నుంచి వచ్చిన జవహర్ నవోదయ విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటుందని విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని బంగ్లాలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. 10వ తరగతిలో మంచిగా చదివి 600 మార్కులకు 575 పైబడి ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. దీంతో మీ జీవితంలో ఒక అడుగు ముందుకు వేశారని, తదుపరి ఇంటర్మీడియట్ లోకి అడుగు పెడుతున్నారని గుర్తుచేశారు.

# డాక్టర్లల నిరసన

**కడప** ప్రభుత్వాస్పత్రిలో ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది రోగులు కాదని,చికిత్స అందించే వైద్యులే అంటూ రాష్ట్రంలో జూనియర్ వైద్యులు ఆందోళనకు దిగారు. వైద్యులకు రక్షణ కల్పించే సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ ఫర్ డాక్టర్స్ చట్టం అమల్లోకి వచ్చేంత వరకు తమ నిరవధిక ఆందోళన విరమించేది లేదని నినదించారు.

కోల్ కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనను ఖండిస్తూ... కడప రాజీవ్ గాంధీ కళాశాలకు చెందిన జూనియర్ వైద్యులు నిరసన తెలిపారు.ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైద్యులు డిమాండ్ చేశారు. నిర్భయ చట్టం వలన ఎలాంటి ప్రయోజనం లేదని... మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వైద్యులు కోరారు

### ఉత్తమ ప్రజా సేవాధికారిగా

# ఆర్డివో కిరణ్ కుమార్

- జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఆర్డీవో
- మంత్రి ఆనం చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్డీవో
- ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో ఆయనకు ఆయనే సాటి
- బెస్ట్ ఎలక్టోరల్ అవార్డు దక్కించుకున్న ఆర్డీవో



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు రెవిన్యూ డివిజన్ ల్ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని మండలాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజలు, ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు పొందిన ఆర్ డి ఓ గా కిరణ్ కుమార్ గుర్తింపు పద్దారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కూడా గూడూరు డివిజనల్ రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల సజావుగా నిర్వహించి సేవలదించినందుకు 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆర్టిఓ కిరణ్ కుమార్ అందుకున్నారు. ముందుగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే గూడూరు డివిజన్లో భారీ వర్షాలు రావడం వరదల్లో చిక్కుకున్న బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి సాయం చేయడంలో ఆర్డీవో వెనకాడ లేదు. 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రకటించడానికి ముందే గూడూరు నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల్లో డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి ఎన్నికలు సజావుగా నిర్వహించి కౌంటింగ్ పూర్తి చేసి విజేత అభ్యర్థులకు ధృవీకరణ పత్రం అందించే వరకు రిటర్నింగ్ అధికారిగా పూర్తి బాధ్యత వ్యవహరించారు. దీంతో రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులచే బేస్ అనిపించుకుని అవార్డులు దక్కించుకున్నారు. అదే విధంగా గూడూరు ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన నీతి నిజాయితీ గా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఏ ప్రభుత్వం లో అయినా ప్రజా ప్రతినిధులు తో కలిసి పోయి అభివృద్ధి, సంక్షేమం సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేసేవారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన సాగరమాల రోడ్డు కు భూ సేకరణ లో భూమి ఉన్న లబ్ధిదారులకు సకాలంలో పరిహారం అందించడంలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఆర్డీవో గా కాకుండా మానవతావాదిగా ఆపదలో ఉన్న అభాగ్యలకు అండగా, పేద విద్యార్థులకు చేయూత, అనారోగ్య బాధితులకు చేయూతను అందిస్తూ గొప్ప మనసున్న మహనీయుడయ్యారు. అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ప్రభుత్వం నుండి మంచి సేవలు అందిస్తున్నారు. గూడూరు డివిజన్లో ఆర్డీవో చేసిన ప్రజా సేవలకు అనేక అవార్డులు దక్కించుకున్నారు.

# బాలివుడ్‌పై కన్నేసిన శ్రీలీల

కథల ఎంపికలో జోరు చూపిస్తోంది అందాల తార శ్రీలీల. ఇప్పటికే 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైంది. బాలీవుడ్ కథానాయకుడు సిద్దార్థ్ మల్హోత్రా 'మిట్టి' అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బల్వీందర్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో కథానాయికగా శ్రీలీల ఎంపికైనట్లు సమాచారం. 'కుటుంబ భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ కథ విన్న వెంటనే సిద్దార్థ్ సరసన నటించడానికి అంగీకారం తెలిపింది శ్రీలీల. ఈ చిత్రంతో తన బాలీవుడ్ ప్రయాణం ప్రారంభం కాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉందీమె. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా చిత్రీకరణను అక్టోబరులో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'రాబిన్‌హుడ్', 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలతో బిజీగా ఉంది శ్రీలీల.



# అనిల్ రావిపూడితో వెంకటేశ్ సినిమా

వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్, దిల్‌రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3' సినిమాల తర్వాత ఈ ముగ్గురి కాంబోలో వస్తున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ చిత్ర సెట్లోకి వెంకటేశ్ అడుగు పెట్టారు. ఈ మేరకు చిత్ర బృందం ఓ మేకింగ్ వీడియోని పంచుకుంది. దీన్ని బట్టి ఈ ప్రస్తుత షెడ్యూల్‌లో వెంకీతో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై కుటుంబ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. తన అందమైన భార్య.. మాజీ ప్రియురాలు మధ్య జరిగే క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనుంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీత మందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆర్ఆర్ఆర్‌లో రామ్‌చరణ్ నటన అదుర్స్

## - ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో ప్రశంసలు

భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో రామ్ చరణ్ , ఎన్టీఆర్‌లకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. పలువురు హాలీవుడ్ ప్రముఖులు గతంలో ఈ సినిమాను ప్రశంసించగా.. తాజాగా ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో.. రామ్ చరణ్‌ను మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోను ఆయన అభిమానులు షేర్ చేస్తున్నారు. దీంతో ఎక్స్‌లో 'ఆర్ఆర్ఆర్' పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఆర్ఆర్ఆర్'లో మెయిన్ హీరో రామ్ చరణ్ నటన అద్భుతం. ఎంట్రీ సీన్, ఎమోషనల్ సన్నివేశాల్లో బాగా నటించారు. యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నారు' అని ప్రశంసించారు. ఎస్.ఎస్.రాజమౌళి ( దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా '2022లో విడుదలైన ఈ మూవీ



బాక్సాఫీస్ వద్ద రూ. 1300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డుల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనుండగా.. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో టబు




'కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను' అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంత మైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది.కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంతమైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఇందులోని తన పాత్ర గురించి కొన్ని ఆసక్తికర సంగతులను పంచుకుంది. ఇందులో సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రను పోషించడం మంచి అనుభవం. ఈ పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. బలమైన, తెలివైన, ఆకర్షణీయమైన పాత్ర ఇది. ఒక నటికి ఇలాంటి పాత్రల్లో నటించినప్పుడు చాలా సంతృప్తిగా ఉంటుంది.

మునుపెన్నడూ ఇలాంటి భిన్నమైన పాత్రను పోషించలేదు. ఇది ఈ సిరీస్‌కే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇలాంటి ఓ గొప్ప కథతో ప్రేక్షకులను పలకరించడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హార్కొనెన్ సిస్టర్స్ ఎలా పోరాడారనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు.

# తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రజిషా విజయన్

తనదైన నటనతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రజిషా విజయన్. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన 'సర్దార్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెరకెక్కుతోన్న 'సర్దార్2'లోనూ రజిషా కీలక పాత్ర పోషిస్తోందని మేకర్స్ గురువారం ప్రకటించారు. ఆమెకు వెల్‌కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పిఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎస్ జే సూర్య మరో ప్రముఖ పాత్ర చేస్తున్నాడు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నట్టు నిర్మాత తెలియజేశారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన 'సర్దార్' సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్‌పైనా అంచనాలు ఏర్పడ్డాయి.



# మరో సినిమాపై చిరు దృష్టి



కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో సెట్స్‌పై గడుపుతున్న సంగతి తెలిసిందే. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే దీని తర్వాత చిరు చేయనున్న ప్రాజెక్ట్ ఏదన్నది అందరిలో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే ప్రస్తుతం సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మోహన్‌రాజా దర్శకత్వంలో చిరు ఓ సినిమా చేసేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దీనికి బి.వి.ఎస్ రవి కథ అందిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని.. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారని వార్తలొస్తున్నాయి. నిర్మాతగా చిరు తనయ సుస్మిత కొణిదెల వ్యవహరించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.

# సంక్షోభంలో సంక్షేమ వసతి గృహం

- విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత
- విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారుతున్న వసతి గృహాల నిర్వహణ
- సమస్యలపై స్పందించని కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే





**గద్వాల(ప్రశ్నన్యూస్)** పేద విద్యార్థుల పట్ల అధికారులకు పాలకులకు వాళ్ల సంక్షేమంపై ఎలాంటి చిత్తశుద్ధి లేదు. పేరుకు మాత్రం కోట్ల సొమ్ము ఖర్చు పెడుతున్నామని ఊకదంపుడు మాటలు చెప్పడం తప్ప చేసింది శూన్యం అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి అయినా అధికారులు పాలకులలో మాత్రం ఎలాంటి స్పందన రాకపోవడం వల్ల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారింది. పేద మధ్యతరగతి వర్గాలకు వరం వసతి గృహాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు గద్వాల్ పట్టణంలో చదువుకోవడానికి వసతి గృహాలు ఎంతో అనుకూలం ప్రభుత్వ వసతి గృహాల్లో వసతులు పూర్తిగా కొరవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గద్వాల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల హాస్టల్‌లో ఇంటర్ నుంచి డిగ్రీ తరగతి వరకు విద్యార్థులు సుమారు 300 మందికి పైగా ఉన్నారు. హాస్టల్ కు కాంపౌండ్ వాల్ పడిపోడంతో రాత్రి సమయంలో విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ నిద్రిస్తున్నారు. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రి నిద్రిస్తున్న సమయంలో పాములు ఏదైనా విష పురుగులు లోపలికి వెళ్లి కాటు వేయచ్చని విద్యార్థులు భయపడుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో పలు వసతి గృహాలలో పాముకాటుకు విద్యార్థులు మృతి చెందుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం రాకపోవడం బాధాకరం. పేద విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గత కొన్ని రోజులుగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు స్పందించకపోవడం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. ఇలా ఉంటే భద్రత లేనందున మరికొందరు విద్యార్థులు చదువులకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఏదైనా విద్యార్థులకు ప్రాణాపాయం జరుగముందే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిదులు బాధ్యత వహిస్తారా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి దృష్టి సారించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రంజుగా రుణమాఫీ రాజకీయం

**- అగ్గిపెట్టే హరీష్ అంటూ కాంగ్రెస్ ట్రోలింగ్ - సీన్‌లోకి వచ్చి కేటీఆర్ సరికొత్త సవాల్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రుణమాఫీ రాజకీయం తెలంగాణలో చాలా తీవ్రంగా సాగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీచేసామని కాంగ్రెస్ చెబుతుంటే చెప్పిన హామీ అమలు చేయకుండా కోతలు పెట్టి మోసం చేశారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మాఫీ చేయడానికి ముందు విసిరిన సవాళ్లను ఇప్పుడు కాంగ్రెస్ గుర్తు చేస్తోంది. రాజీనామా ఎప్పుడు చేస్తారని ప్రశ్నిస్తోంది. రుణమాఫీ గడువు ఆగస్టు 15తో పూర్తి అయింది. ఆఖరి విడత రుణమాఫీని అదే రోజు చేసినట్టు ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. దేశ చరిత్రలోనే ఎవరూ ఎప్పుడూ చేయని విధంగా రుణమాఫీ చేసి చూపించామన్నారు రేవంత్ రెడ్డి. ఆగస్టు 15 నాటి స్పీచ్‌లో కూడా దీనిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ గతంలో సవాల్ చేసినట్టు హరీష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఆగస్టు 15 ఇలా వెళ్లిందో లేదో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలు పెట్టారు కాంగ్రెస్ నేతలు. అగ్గిపెట్టె హరీష్‌రావు అంటూ ట్రోలింగ్ మొదలు పెట్టారు. చెప్పినట్టు రుణమాఫీ చేశామని తమకు రాజీనామా ఎప్పుడు చేస్తారని ఆ ఫ్లెక్సీల్లో ప్రశ్నిస్తున్నారు. రుణమాఫీ అయిపోయే నీ రాజీనామా ఏడబోయే అంటూ నిలదీస్తున్నారు కాంగ్రెస్ నేతలు. కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అభిమానుల పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి హరీష్‌రావును టార్గెట్ చేశారు.

### ప్రజలు ఫుట్‌బాల్ ఆడుకుంటారు: కేటీఆర్

దీనిపై అదేస్థాయిలో కౌంటర్ ఇస్తోంది. నువ్వు చేసిన రుణమాఫీ నిజమైతే నీ నియోజకవర్గానికే మీడియాతో కలిసి వెళ్దామని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ చేశారు. ఒక్క రైతు వేదికలో వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పినా రాజకీయాలు వదిలేస్తానంటూ ఛాలెంజ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ పచ్చిమోసాన్ని ఎండగడతామన్నారు. సీఎంకు దమ్ముంటే సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్బాల్ ఆడతారని అన్నారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా మొత్తం సంపూర్ణంగా రుణమాఫీ చేశామని చెబితే అది సంపూర్ణంగా దిగజారటమేనన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసినందుకు సీఎంపై చీటింగ్ కేసు పెట్టాలి అని విమర్శించారు. బీఆర్ఎస్. ఇప్పటికే గురువారం మాట్లాడిన ఆయన ఇలాంటి దిక్కుమాలిన సీఎంను ఎప్పుడూ చూడలేదని ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ చేస్తున్న ట్రోలింగ్‌కు మరింతగా కౌంటర్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. రేవంత్ రెడ్డి రైతులనే కాకుండా దేవుళ్లను కూడా మోసం చేశారన్న ట్యాగ్‌లైన్‌తో పోరుకు సిద్ధమవుతోంది. రుణమాఫీ చేస్తామంటూ అప్పట్లో రేవంత్ రెడ్డి ప్రచారానికి వెళ్తున్న సందర్భంగా చాలా దేవుళ్ల వద్ద ఒట్లు వేశారు. దీన్నే కౌంటర్‌గా వాడుకోవాలని చూస్తున్నారు హరీష్. రేవంత్ రెడ్డి ఒట్లు వేసిన దేవుళ్ళ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయాలని నిర్ణయించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చినట్టు భేషరతుగా రుణమాఫీ అమలు చేయకపోవడంపై ఆగ్రహంతో ఉన్న హరీష్ మాట తప్పిన తీరును ఎండగట్టేందుకు ఈ పంథాను ఎంచుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా రుణమాఫీపై ఎలాంటి ప్రకటన చేయలేదని మూడు నెలల క్రితం బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య వార్ నడిచింది. ఆ టైంలో విమర్శలు ప్రతి విమర్శలే కాకుండా సవాళ్లు ప్రతి సవాళ్లు కూడా సాగాయి. అదే టైంలో ఆగస్టు 15 డెడ్‌లైన్‌గా పెట్టుకున్నామని ఆ లోపు రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ లోపు




రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాల్ చేశారు. దీనికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ సవాల్‌ను స్వీకరించారు. ఆగస్టు 15లోపు చేయకుంటే రాజీనామా చేస్తామన్నారు. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా మూడు విడతలుగా రుణమాఫీ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 15 లోపు మొత్తం ప్రక్రియ పూర్తి చేసినందుకు సవాల్‌కు కట్టుబడి హరీష్‌రావు రాజీనామా చేయాలని రేవంత్ వైరా సభలో డిమాండ్ చేశారు.

# ఆడపడుచులను అగౌరవపరిచే సంస్కృతి కాదు మాది

**- మాజీ మంత్రి కేటీఆర్ వివరణ**



**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్):** కేటీఆర్ మహిళలపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. చివరకు ఆయన దిష్టిబొమ్మలను తగులబెట్టే దాకా వెళ్లింది. మహిళా సంఘాలు కూడా తీవ్రంగా మండిపడుతున్నాయి. ఆర్టీసీ బస్సులలో తెలంగాణ మహిళలు కుట్లు, అల్లికలు, నిత్యావసరాలు అమ్ముకుంటే తప్పేమిటని కాంగ్రెస్ మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అవన్నీ అమ్ముకుంటే ఫర్వాలేదు..వాళ్లు ఎలాంటి బ్రేక్ డ్యాన్సులు చేసినా ఫర్వాలేదు..కానీ బస్సుల్లో టిక్కెట్ కొనుక్కుని సీట్లు దొరకక అల్లాడుతున్న జనాలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను కేవలం బస్సుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాఖ్యలు చేశానని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ మహిళా కమిషన్ కేటీఆర్ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంది.తక్షణమే విచారణ జరిపించాలని మహిళా కమిషన్ ను ఆదేశించింది. దీనిపై మంత్రి సీతక్క సైతం కేటీఆర్ పై ఘాటుగానే స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోందని ..అది చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని కేటీఆర్ పై రివర్స్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ తాను చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తాను ఉద్దేశ పూర్వకంగా మహిళలపై అలాంటి కామెంట్స్ చేయలేదని..తనకు, తమ పార్టీకి మహిళలంటే ఎంతో గౌరవముందని అన్నారు. అనవసరంగా దీనిని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.కించపరిచే ఉద్దేశం లేదుఒక వేళ తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరికైనా మనస్తాపం కలిగివుంటే క్షమించమని కోరుకుంటున్నానని అన్నారు. తనకు అక్కచెల్లెళ్లను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదని అన్నారు. కావాలనే కాంగ్రెస్ మంత్రులు దీనిని పెద్దగా చేసి రాజకీయం నడుపుతున్నారని అన్నారు. ఇలాంటి చీఫ్ ట్రిక్స్ వలన నష్టపోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చామని అన్నారు.

పెద్ద మనసుతో తెలంగాణ మహిళలు అర్థం చేసుకుంటారని..ఆ నమ్మకం తనకు ఉందని కేటీఆర్ అంటున్నారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగడతో జలమయం
- బయటకు రావద్దని నగర ప్రజలకు హెచ్చరిక



**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్):** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, బేగంపేట్, మారేడుపల్లి, కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ కాలనీ, బాచుపల్లి, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, కోఠి, లక్డీకాపూల్, ఎల్బీనగర్, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. డ్రైనేజీలు పొంగడంతో రహదారులపైకి నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జీహెచ్‌ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. సాయం కోసం 040 21111111కు ఫోన్ చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. వర్షం కారణంగా నగరవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య నెలకొంది. లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్‌పేట, ఖాజాగూడ కూడలి, మల్కంచెరువు, బయోడైవర్సిటీ కూడలి, ఐకియా కూడలి, గచ్చిబౌలిలోని ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరమైతేతప్పా బయటకి రావద్దని.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌లోభారీ వర్షం కురుస్తోందని, పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, అమీర్‌పేట, వెంగళరావు నగర్, యూసఫ్‌గూడ, ఐడీఏ బొల్లారం, గుమ్మడిదలలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని అధికారులు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచిస్తున్నారు. నగరం పశ్చిమం వైపున ఉన్న గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, అల్విన్, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్‌ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం కూడా వర్షాలు దంచికొట్టాయి.వానలతో చాదర్ ఘాట్, మలక్ పేటలలో వరద నీరు నిలిచింది. చాదర్ ఘాట్ నుంచి మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఐటీ కారిడర్ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ స్తంభించిందని పోలీసులు తెలిపారు. రాత్రి వరకు నిరంతరాయంగా వర్షం కురుస్తుందని.. నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.భాగ్యనగరానికి రెడ్ అలర్ట్ జారీ చేయడంతో పరిస్థితులను నిరంతరం మానిటర్ చేసేందుకు జీహెచ్‌ఎంసీ విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ అధికారులు హెచ్చరించారు.

# మంకీఫాక్స్ అంటువ్యాధి

- మంకీఫాక్స్‌ను గ్లోబల్ ఎమర్జెన్సీగా ఆరోగ్య సంస్థ ప్రకటన
- ఆఫ్రికా దేశంలో 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదు
- హైదరాబాద్‌లోనూ అప్రమత్తమైన అధికారులు



**న్యూఢిల్లీ (ప్రశ్నన్యూస్):** కరోనా కంటే మంకీఫాక్స్ డేంజర్,ఇది అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఎమర్జెన్సీగా ప్రకటన జారీ చేయడంతో హైదరాబాద్ నగరంలో అలర్ట్ ప్రకటించారు. ఆఫ్రికా దేశ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తత ప్రకటించారు.ఆఫ్రికా దేశంలో ఇప్పటికే 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదయ్యాయి.ఈ మహమ్మారి వల్ల 460 మంది మరణించారు. ఇది అంటువ్యాధి కావడంతో ఆఫ్రికన్ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఉన్నందున డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ఆఫ్రికాలో మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతుండటంతో ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ వాచ్‌డాగ్ ప్రజారోగ్యశాఖ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.ఈ వైరస్ వ్యాప్తి పలు ఆఫ్రికన్ దేశాల్లో, డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వ్యాపిస్తుంది.మంకీపాక్స్‌ను కాంటినెంటల్ సెక్యూరిటీ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటిస్తున్నామని ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధిపతి జీన్ కసేయా చెప్పారు.-ఆఫ్రికన్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి వచ్చి ఉన్నందున, ఈ అంటు వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఉన్నత విద్య అభ్యసించే ఆఫ్రికన్ విద్యార్థులకు హైదరాబాద్ ప్రముఖ గమ్యస్థానంగా ఉంది.డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో ఆఫ్రికన్ విద్యార్థులపై వైద్యులు దృష్టి సారించారు. ఆఫ్రికాలో 2022వ సంవత్సరంలో మంకీఫాక్స్ వ్యాధిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గుర్తించింది.ఈ వైరస్ మశూచి వంటి లక్షణాలతో కూడిన వైరల్ జూనోటిక్ వ్యాధి అని తేలింది. ఈ వైరస్ మంకీపాక్స్ వైరస్ వల్ల సంభవిస్తుంది.ఈ వ్యాధిని మొదటిసారిగా 1958వసంవత్సరంలో కోతుల్లో కనుగొన్నారు. మొదటి మానవ కేసు 1970వ సంవత్సరంలో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వెలుగుచూసింది. 2003వ సంవత్సరంలో ఆఫ్రికా వెలుపల మొట్టమొదటి మంకీపాక్స్ వ్యాప్తి అమెరికాలో వెలుగుచూసింది. మంకీఫాక్స్ వైరస్ గాలి ద్వారా సంక్రమించే కోవిడ్‌లా కాదు.ఈ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం, లైంగిక సంపర్కం లేదా గాయాలతో సన్నిహిత సంబంధం ద్వారా మాత్రమే వ్యాధి సోకుతుంది. మంకీఫాక్స్ లక్షణాలు:మంకీఫాక్స్ వైరస్ లక్షణాలు శోషరస గ్రంథుల వాపు, జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్ర బలహీనతలుంటాయి.

జ్వరం వచ్చిన 1-3 రోజులకు చర్మంపై దద్దుర్లు మొదలవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గురువారం మంకీపాక్స్‌ను అంతర్జాతీయ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో, ప్రజలు ఈ వైరస్ ప్రమాద కారకాలు,ఎక్స్‌పోజర్‌ను తగ్గించే చర్యల గురించి తెలుసుకోవాల్సి ఉందని డాక్టర్లు చెబుతున్నారు.ఆఫ్రికా దేశం నుంచి హైదరాబాద్ కు విద్యార్థులు వచ్చినందున,మంకీఫాక్స్ వైరల్ ఇన్‌ఫెక్షన్ గురించి సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ నగరానికి చెందిన ఆశ్రిత ఆసుపత్రి డాక్టర్ రామ్మోహన్ రావు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఆఫ్రికా విద్యార్థుల వల్ల మంకీఫాక్స్ వైరస్ ప్రబలినట్లు ఎలాంటి కేసులు రాలేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. ఈ వైరస్ గురించి హైదరాబాద్ లో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని డాక్టర్ రాజారావు కోరారు. ఆఫ్రికన్ దేశాలకు చెందిన మంకీఫాక్స్ రోగుల ప్రయాణ చరిత్రను తప్పనిసరిగా ట్రాక్ చేయాలి.మంకీపాక్స్ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం ద్వారా వ్యాపిస్తుంది. గత 21 రోజుల్లో ఆఫ్రికా నుంచి హైదరాబాద్ వచ్చిన వారి ప్రయాణ చరిత్రను పరిశీలించాల్సి ఉంది.శరీరంపై తీవ్రమైన దద్దుర్లు ఉంటే,వారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588